

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

# వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 242 | మంగళవారం 19 మే 2026 | పేజీలు 8 | వెల : 05



## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

- ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం
- రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటన

## సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు

# నీటి విడుదల



- 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి
- ఇరిగేషన్ క్యాలెండర్ లో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యమైన లిఫ్ట్ స్కీంలు
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు వెంటనే నీటిని విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. దీంట్లో భాగంగా ఇరిగేషన్ క్యాలెండర్ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణం, శంకుస్థాపనలు చేపట్టేలా చూడాలి. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో 25 ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ ను సీఎం చంద్రబాబు - మిగతా3లో



## ఇంధనం మంటలు..

# రోడ్డెక్కిన వైసీపీ శ్రేణులు

- మోసకారి చంద్రబాబు
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన

**అమరావతి**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైస్సార్‌సీపీ శ్రేణు లు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా భగ్గుమన్నారు. అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్య కర్తలు రోడ్డుపైకి వచ్చి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతో పాటు పెట్రోల్, - మిగతా3లో



## రోడ్లపై నమాజ్ వద్దు..

- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..?
- ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే.
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు



## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

- సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదు
- చర్చలతోనే శాంతి స్థాపన.. నార్వేలో ప్రధాని మోదీ వ్యాఖ్య
- రష్యా-ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలి

## సింహాల రక్షణకూ 'ఏఐ'




- గిర్ అడవుల్లో పైలట్ ప్రాజెక్టు
- ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎలా పనిచేస్తుంది
- ఎక్కడికక్కడ సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేల ఏర్పాటు
- వాహనాల వేగ పరిమితి గంటకు 30 కి.మీ మాత్రమే
- అతివేగంతో దూసుకెళ్తే, కమాండ్ కంట్రోల్ సెంటరుకు అలర్ట్
- రైల్వే ట్రాక్‌పై సింహం అడుగుపెట్టగానే అలర్ట్

## వేటకు విరామం..

# గంగపుత్రులకు సర్కారు సాయం

- ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు
- కావాలిలో రేపు 1.30 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు



**అమరావతి**

వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రెండో ఏడాది ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే - మిగతా3లో

## కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

- ఖర్గే, రాహుల్, రేవంత్ హాజరు
- కేరళలో కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం
- 20మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్





## చైనాలో భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు
- ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం

## ఎల్‌నినో ప్రభావాన్ని

# ఎదుర్కొంటాం!

- ఖరీఫ్‌కు వ్యవసాయ పూర్తి సన్నద్ధత
- రైతులకు ప్రత్యేక యూరియా కార్డుల విధానం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

ఎల్‌నినో ప్రభావాన్ని ఎందుర్కొనేందుకు వ్యవసాయ శాఖ పూర్తి సన్నద్ధంగా ఉందని ఆ శాఖ మంత్రి కిజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఖరీఫ్--2026 సీజన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, జేడీలు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పంటల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని - మిగతా3లో

## నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని నిర్ణయం
- నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ,
- ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ



# చిన్న నేతలపై జ'గన్' ఎలివేషన్ ఇస్తున్న మాజీ సీఎం




**కర్నూలు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తహతహలాడుతోంది. 2029 ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. అందుకోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడుచుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీలో చేరికలను ప్రోత్సహించి.. బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అందులో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి శ్రీనివాసరావు అనే నేతను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పేరులో మోపిదేవి ఉండడంతో.. ఒకప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు సమీప బంధువు అని అంతా భావించారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేశారని.. ఆయనకు అక్షరాల 2800 ఓట్లు వచ్చాయని.. నోటాకు కంటే కాస్త ఎక్కువ ఓట్లు అని ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరికల విషయంలో ఇప్పుడు భిన్న ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీలో చేరేందుకు హేమా హేమీలు ముందుకు వచ్చేవారు. అటువంటిది ఓ రెండు వేల ఓట్లు వచ్చిన నాయకుడిని చేర్చుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చూపించిన శ్రద్ధ ఇప్పుడు హైలెట్ అవుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సాకే శైలజానాథ్ చేరిన తర్వాత.. పెద్ద పెద్ద తలకాయలు వస్తాయని అంతా భావించారు. కానీ ఇప్పుడు చిన్న నాయకులను సైతం చేర్చుకునేందుకు జగన్మోహన్ రెడ్డి అంత ఆసక్తి చూపిస్తుండడం మాత్రం విశేషం. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి సన్నిహితులకు కనీస స్థానం లేదు ఆ పార్టీలో. ఇప్పుడు వారిని రమ్మంటూ పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. కానీ చిన్న నాయకులను సైతం పార్టీలో చేర్చుకునే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అతి ఇప్పుడు చర్చకు దారితీస్తోంది.కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు జగన్ మోహన్ రెడ్డి. ఎంతోమంది నేతలకు అవకాశాలు కల్పించారు. 151 మందికి ఎమ్మెల్యేలుగా ఛాన్స్ ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎంపీలుగా అవకాశం ఇచ్చారు. ఓ 50 మంది వరకు మంత్రులుగా ఛాన్స్ కల్పించారు. వందలాది మందికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఓ చిన్న నేతను పార్టీలో చేర్చుకునే క్రమంలో ఇస్తున్న ప్రాధాన్యం అంతా ఇంత కాదు. ఒకప్పుడు ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు కలిసేందుకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదు. అటువంటిది ఇప్పుడు ఒక చిన్న నాయకుడు కూడా పెద్ద నేతగా పరిగణిస్తుండడం మాత్రం గొప్ప విషయం..కర్నూలులో సైతం

కర్నూలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యాక్టివ్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో పర్యటించారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. మంత్రిగా ఉన్న టీజీ భరత్ పైనే ఆరోపణలు చేశారు. అనేక రకాల విమర్శలు చేశారు. అదే స్థాయిలో టిడిపి నుంచి ఆయనపై కౌంటర్ అటాక్ ప్రారంభం అయింది. ఏదైనా వివాదం సృష్టించాలి అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రంగంలోకి దిగుతారు అనేది టిడిపి నేతలు వాదన. జగన్మోహన్ రెడ్డి వాడుకుంటున్న మనిషిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఒక విమర్శ ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు టిడిపి నేతలు. ఆయన కంటే వెనుక రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సోదరి, అంటే పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. కానీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాత్రం చట్టసభలకు ఇంతవరకు ఎన్నిక కాలేకపోయారు.కర్నూలు జిల్లాలో బైరెడ్డి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ ప్రస్థానం ఉంది. ఆ ఫ్యామిలీ ఆది నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చింది. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి కూడా ఎమ్మెల్యేగా వ్యవహరించారు. మంత్రి పదవి చేపట్టారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సైతం టిడిపి ద్వారా ఎన్నో పదవులు పొందారు. చట్టసభలకు ఎన్నికయ్యారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ్ముడు కుమారుడే సిద్ధార్థ రెడ్డి. ఆయనపై పలుమార్లు కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ తరహాలో కామెంట్స్ చేస్తుంటారు. తనకు జైలు జీవితం కొత్త కాదు అన్నట్టు మాట్లాడుతుంటారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలోనే సిద్ధార్థ రెడ్డి సైతం వైసీపీలో చేరారు. అయితే రాజశేఖర్ రెడ్డి తిరిగి బిజెపిలోకి వచ్చి అక్కడి నుంచి.. టిడిపిలో చేరిపోయారు. ప్రస్తుతం ఆయన కుమార్తె ఎంపీగా ఉన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. పిట్ట కథలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతుం టారు. అయితే చట్టసభలకు ఇంతవరకు ఛాన్స్ ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. పక్క జిల్లాల్లో సైతం చాలామంది నేతలకు అవకాశం కల్పించింది జగన్మోహన్ రెడ్డి. అటువంటిది ఉద్దేశపూర్వకంగానే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సొంత నియోజకవర్గం నందికొట్కూరు ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. మరి అటువంటిప్పుడు సిద్ధార్థ రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వచ్చు కదా. లేకుంటే వేరే అసెంబ్లీ నియోజకవర్గం కేటాయించవచ్చు కదా? అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. 2014లో ఛాన్స్ దక్కలేదు. 2019లో అవకాశం ఇవ్వలేదు. 2024లో పరిగణలోకి తీసుకోలేదు. అయితే సిద్ధార్థ రెడ్డి మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే తపన పడుతున్నారు. ఎక్కడైనా వివాదాస్పద అంశాలను హైలెట్ చేయాలనుకుంటే జగన్మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని ప్రయోగిస్తారన్న టాక్ ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి. లేకుంటే వేరే అసెంబ్లీ నియోజకవర్గం కేటాయించవచ్చు కదా? అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. 2014లో ఛాన్స్ దక్కలేదు. 2019లో అవకాశం ఇవ్వలేదు. 2024లో పరిగణలోకి తీసుకోలేదు. అయితే సిద్ధార్థ రెడ్డి మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే తపన పడుతున్నారు. ఎక్కడైనా వివాదాస్పద అంశాలను హైలెట్ చేయాలనుకుంటే జగన్మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని ప్రయోగిస్తారన్న టాక్ ఉంది. మరి అందులో ఎంత వాస్తవం

# వైసీపీ గ్రాఫ్ పెరిగిందా... తగ్గిందా



**విజయవాడ :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. వచ్చే నెల 12 నాటికి రెండేళ్లు పూర్తికానుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన ఈ రెండు సంవత్సరాల్లో.. ఆ పార్టీకి గ్రాఫ్ పెరిగిందా? తగ్గిందా? అంటే సరైన సమాధానం దొరకని పరిస్థితి. అయితే ఒక్క మాట మాత్రం చెప్పగలం. గతంలో అధికారంలో ఉన్నప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు ను ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేక పోతున్నారు.. అదే సమయంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తోంది. ముఖ్యంగా పారిశ్రామిక పెట్టుబడులతో పాటు అభివృద్ధి పనులను చేసి ప్రజల దృష్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లకుండా చూస్తోంది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుణ పాఠాలు నేర్చుకోలేదు. ప్రజలను ఒప్పించే ప్రయత్నం చేయలేదు. వారితో మమేకం కాలేకపోతోంది కూడా.అమరావతి రాజధాని అంశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నీడలా వెంటాడుతూనే ఉంది. ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి తాజాగా ప్రతిపాదన చేసిన మావిగన్ పై ప్రజల్లో ప్రతికూలత తెచ్చింది. ఆయన మాటలను ప్రజలు చాలా తేలిగ్గా తీసుకున్నారు. అదేదో కొత్త ప్రతిపాదన కంటే అమరావతిపై విషం చిమ్మడమే అనేది మెజారిటీ ప్రజల అభిప్రాయం. గతసారి టిడిపి అధికారంలోకి వచ్చినప్పుడు అమరావతిలో గ్రాఫిక్స్ చేశారు అంటూ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలను ప్రజలు నమ్మారు. ఇప్పుడు కూడా అమరావతిపై పదే పదే ఆ తరహా ప్రచారం చేయడానికి ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మొన్నటి ఎన్నికల్లో అమరావతి రాజధాని అనేది ఒక అజెండాగా తీసుకున్నారు ప్రజలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అయినా పదేపదే దాని జోలికి వెళ్లి ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరు కాకపోవడం సైతం ఆ పార్టీకి మైనస్. కేవలం ప్రతిపక్ష హోదా ఇస్తేనే ప్రజల గురించి సభకు వచ్చి మాట్లాడతానని జగన్ చెప్పడాన్ని ఎవరు హర్షించడం లేదు. పైగా ప్రజల మధ్యకు జగన్మోహన్ రెడ్డి వచ్చింది చాలా తక్కువ. ప్రస్తుతం ఆయన తన సొంత పార్టీ నేతల అరెస్టు సమయంలోను.. వారి ఇళ్లల్లో పరామర్శలకు.. వివాహాలకు మాత్రమే హాజరయ్యారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళనల సమయంలో సైతం ఆయన హాజరుకావడం లేదు. అదికూడా ఆ పార్టీ గ్రాఫ్ తగ్గించింది. పైగా స్థానికంగా కూడా ఉండడం లేదు. ఇతర రాష్ట్రంలో నాలుగు రోజులు పాటు ఉంటే.. తాడేపల్లి లో మూడు రోజులు గడుపుతున్నారు. వీకెండ్ సర్వీసులు బెంగళూరు నుంచి ఉండడంతో ప్రజలు పెద్దగా నమ్మడం లేదు జగన్మోహన్ రెడ్డిని. అన్నింటికీ మించి వైఫల్యాలను అధిగమించడం లేదు ఆ పార్టీ.టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తెస్తోంది. దీనిని ఆహ్వానించడం లేదు జగన్మోహన్ రెడ్డి. విశాఖకు ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అనుబంధా ఐటీ పరిశ్రమలు వచ్చాయి. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగింది. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. అమరావతిలో అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. వీటికి ఆహ్వానించక పోగా.. భూ సమీకరణ, భూ సేకరణ పేరుతో అడ్డు తగులుతున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. ఇలాంటి కారణాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుంది తప్ప.. ఎంత మాత్రం పెరగడం లేదన్నది విశ్లేషకుల మాట. చూడాలి ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో..

### కొడాలి, వల్లభనేనిలకు క్లాస్

ఏపీలో అత్యంత హాట్ నియోజకవర్గాలు గుడివాడ, గన్నవరం. కృష్ణాజిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాలు ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలిచేవి. ఎందుకంటే ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఉండే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ తరచు వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారు. ముఖ్యంగా రాజకీయ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుపై విరుచుకుపడేవారు. ఆయన కుమారుడు లోకేష్ పై సైతం వ్యక్తిగత కామెంట్లు చేసేవారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఈ ఇద్దరు నేతలు ఒక వెలుగు వెలిగారు. ఇందులో కొడాలి నాని మంత్రిగా కూడా వ్యవహరించారు. అటు వంశీ మోహన్ ఎమ్మెల్యే గా ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో ఆ ఇద్దరూ ఓడిపోయారు. ముందుగా అనారోగ్యానికి గురయ్యారు. ఇంకొకరు జైలుకు వెళ్లి అనారోగ్యం పాలయ్యారు. అయితే ఇప్పుడు ఆ ఇద్దరూ నియోజకవర్గాలకు దూరంగా ఉన్నారు. దీంతో వైసిపి కార్యకలాపాలు నిలిచిపోయాయి. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పిలిచి మాట్లాడినట్లు తెలుస్తోంది.మొన్ననే రేపల్లెలో మోపిదేవి శ్రీనివాసరావు అనే కాంగ్రెస్ నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు మొన్నటి ఎన్నికల్లో నోటా తో సమానంగా ఓట్లు వచ్చాయి. అయినా సరే అవసరం ఉంది కాబట్టి జగన్మోహన్ రెడ్డి మోపిదేవి శ్రీనివాసరావును పిలిచి పార్టీ కండువా కప్పారు. స్థానిక వైసీపీ ఇన్చార్జ్ మోహన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని.. ఆయన గెలుపు బాధ్యతలు తీసుకుంటే.. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవి ఇస్తానని జగన్ హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు గుడివాడ తో పాటు గన్నవరంలో అదే ఫార్ములా తో అడుగులు వేస్తున్నారట జగన్. అందుకే ఆ ఇద్దరు నేతలను పిలిచి చర్చించారట. వారి అభిప్రాయాన్ని సేకరించారట.గుడివాడలో ఇవే తనకు చివరి ఎన్నికలు అని కొడాలి నాని మొన్న ప్రకటించారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా గుడివాడలో పార్టీ యాక్టివిటీస్ తగ్గాయి. అదే సమయంలో టిడిపి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దూసుకుపోతున్నారు. గన్నవరం లో కూడా అదే పరిస్థితి. అక్కడి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గంలో బలమైన నేతగా ఎదిగారు. అందుకే ఆ రెండు నియోజకవర్గాల్లో టిడిపి పట్టు బిగించడంతో జగన్మోహన్ రెడ్డి పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. గుడివాడలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓ ఎన్నారై జగన్మోహన్ రెడ్డికి టచ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇంకోవైపు గన్నవరం నియోజకవర్గానికి చెందిన మహిళ నేత సుంకర పద్మశ్రీ సైతం వైసీపీలోకి వచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. ఆమె కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలిగా ఉన్నారు. పిసిసి అధ్యక్ష పదవి ఆశించారు. షర్మిల రూపంలో ఆమెకు ఛాన్స్ మిస్సయింది. అందుకే ఆమె వైసీపీ వైపు చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఇద్దరు నేతలను పిలిచి పార్టీలోకి కొత్తవారు వస్తున్నారని.. ఉంటే మీరు రంగంలో ఉండండి.. లేకుంటే వారికి ఛాన్స్ ఇస్తానంటూ జగన్మోహన్ రెడ్డి కుండ బద్దలు కొట్టినట్లు సమాచారం. నాయకురాలిగా ఉన్నారు. పిసిసి అధ్యక్ష పదవి ఆశించారు. షర్మిల రూపంలో ఆమెకు ఛాన్స్ మిస్సయింది. అందుకే ఆమె వైసీపీ వైపు చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఇద్దరు నేతలను పిలిచి పార్టీలోకి కొత్తవారు వస్తున్నారని.. ఉంటే మీరు రంగంలో ఉండండి.. లేకుంటే వారికి ఛాన్స్ ఇస్తానంటూ జగన్మోహన్ రెడ్డి కుండ బద్దలు కొట్టినట్లు సమాచారం.

## సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. ఈ క్రమంలో గతంలో ప్రకటించిన ప్రాజెక్టులు కాకుండా...ప్రాధాన్యత కలిగిన మరో 11 ప్రాజెక్టుల పనులు కూడా చేపట్టాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ఆ మేరకు ఆ 11 ప్రాజెక్టులను ఇరిగేషన్ క్యాలెండరులో చేర్చాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, సివిల్ వర్క్స్ వంటి వాటికి ఎలాంటి నిధుల కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారులను సూచించారు. గతంలో ప్రకటించిన 25...సమీక్షలో ప్రకటించిన 11 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా తీసుకుని ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్ కు అనుగుణంగా పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు.. వివిధ ప్రాజెక్టుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. హంద్రినీవా ఫేజ్ 1 లో భాగంగా కాలువల వెడల్పు 92 శాతం పూర్తి అయ్యిందని అధికారులు చెప్పారు. ఫేజ్ 2 కుప్పం--పుంగనూరు కాలువల లైనింగ్ 85 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. 2014--19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం లిఫ్ట్ స్కీంలకు అవసరమైన కేటాయింపులు జరిపేదని...అలాగే మరమ్మత్తులకు తగినన్ని నిధులు వెచ్చించే వాళ్లని అధికారులు తెలిపారు. అయితే 2019--24 మధ్య కాలంలో లిఫ్ట్ స్కీంలకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరపలేదని అధికారులు సీఎంకు వివరించారు. దీని వల్ల సుమారు 362 లిఫ్ట్ స్కీంలు నిర్వీర్యం అయ్యాయని అధికారులు వెల్లడించారు. సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటాం!

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. యూరియా సరఫరా విషయంలో ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాల వారీగా నిల్వలపై పకడ్బందీగా పర్యవేక్షణ ఉండాలని, అధికారుల వద్ద ఉన్న లెక్కలకు వాస్తవ నిల్వలకు పొంతన ఉండేలా చూడాలని ఆయన హెచ్చరించారు. ఎరువుల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత డీలర్లపై తక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేక కార్డుల విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నానో యూరియా, మిశ్రమ పంటలు, అంతర పంటల సాగును విస్తతంగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వేటకు విరామం..

## గంగపుత్రులకు సర్కారు సాయం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయనుంది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయనున్నారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు... 61 రోజుల పాటు సముద్రంలో చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేటకు విరామం ఉంటుంది. ఈ సమయంలో మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. హామీ ఇచ్చినట్టుగానే గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు సాయం అందించగా... ఈ ఏడాది 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. ఈ ఏడాది లబ్ధిదారు కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది. రెండేళ్లలోనే మత్స్యకారుల కుటుంబాలకు వేట నిషేధ సమయంలో రూ.505 కోట్లను సాయంగా అందించింది. గత ప్రభుత్వం మత్స్యకారులకు కేవలం రూ.10 వేల సాయాన్ని మాత్రమే అందించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ బలహీన వర్గాల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సాయాన్ని రూ.20,000 పెంచుతూ ప్రజా ప్రభుత్వం బాసటగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది ఇవ్వడంతో పాటు లబ్ధిదారుల సంఖ్యను పెంచి నిధులు విడుదల చేయడం ద్వారా మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోంది.

## ఇంధనం మంటలు.. రోడ్డెక్కిన వైసీపీ శ్రేణులు

-మొదటిపేజీ తరువాయి

డీజిల్ ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెంచి రైతులు, వాహనదారులు, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తాజా పెంపుతో లీటర్ పెట్రోల్ ధర రూ.113.62, డీజిల్ ధర రూ.101.24కి చేరిందని, దేశంలోనే అత్యధిక ఇంధన ధరలు ఏపీలో ఉండటం కూటమి ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివద్ధి పథకాలను రద్దు చేయడమే కాకుండా ఇప్పుడు "దంచుడే దంచుడు" విధానంతో ప్రజలపై భారాలు మోపుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ఇప్పుడు చంద్రబాబు, నారా లోకేష్ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని, ప్రజలంతా ఈ మోసాలను గమనించి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఫేక్ కరెన్సీ గ్యాంగ్‌తో పోలీసులు

**నెల్లూరు :** చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు (జీడి నెల్లూరు) పరిధిలో దొంగనోట్ల ముఠా కలకలం రేపింది. తాము పోలీసులం అని బెదిరించి. కొబ్బరికాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన వ్యాపారుల వద్ద నుంచి రూ. 10 లక్షల అసలు నగదును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ కేసులో అత్యంత షాకింగ్ విషయమేమిటంటే.. దొంగనోట్లు మార్పిడి చేసే ఈ ముఠాతో చేతులు కలిపి చిత్తూరు ట్రాఫిక్ ఏఎస్ఐ లోకనాథం, ఏఆర్ కానిస్టేబుల్ రవి తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే దొంగలతో కలిసి దోపిడీకి ప్లాన్ చేయడం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.పోలీసుల వివరాల ప్రకారం.. జీడి నెల్లూరు మిట్ట హరిజనవాడకు చెందిన సెల్వం, దేవా, తమిళనాడులోని వేలూరుకు చెందిన ఇళంగోవన్, చిత్తూరు ట్రాఫిక్ ఏఎస్సై లోకనాథం, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రవి కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. తాము తక్కువ ధరకే దొంగనోట్లు ఇస్తామంటూ తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మంజు, విజయ్ అనే వ్యక్తులకు ఎర వేశారు. పది లక్షలు ఇస్తే అందుకు కోటి రూపాయల ఫేక్ కరెన్సీ ఇస్తామని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితులు రూ. 10 లక్షల అసలు నగదు తీసుకుని వారు చెప్పినట్లుగానే గంగాధర నెల్లూరుకు వచ్చారు. బాధితులు అక్కడికి చేరుకోగానే.. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం ఏఎస్ఐ, కానిస్టేబుల్ రంగంలోకి దిగి తాము పోలీసులమంటూ బెదిరించి వారి వద్ద ఉన్న రూ. 10 లక్షల క్యాష్‌ను బలవంతంగా లాక్కొని ముఠాతో కలిసి పరారయ్యారు.ఈ మోసంపై బాధితులు వెంటనే జీడి నెల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాము కేవలం కొబ్బరికాయల వ్యాపారం నిమిత్తం కొనుగోలు చేయడానికి వస్తే.. కొందరు పోలీసులం అని బెదిరించి, దొంగనోట్ల ముఠాతో కలిసి తమను మోసం చేశారని వాపోయారు. బాధితుల ఫిర్యాదుపై గంగాధర నెల్లూరు సీఐ ప్రసాద్ తక్షణమే స్పందించి గాలింపు చర్యలు చేపట్టారు. కేవలం గంటల వ్యవధిలోనే దొంగనోట్ల ముఠా సభ్యులతో పాటు వారికి సహకరించిన పోలీసులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బట్టుకండిగ గ్రామం వద్ద ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్ సహా ముఠా సభ్యులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన సీఐ ప్రసాద్.. నిందితులను పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు. పోలీసులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బట్టుకండిగ గ్రామం వద్ద ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్ సహా ముఠా సభ్యులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన సీఐ ప్రసాద్.. నిందితులను పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- ప్రజాదర్బార్ నిర్వహించిన బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త మే 18 పారదర్శకతతో కూడిన సత్వర పరిష్కారాలను అంది స్తామని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని పులివెందుల టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారంపులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించడం జరిగింది. పులివెందుల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను ను సావధానంగా విని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. దీనికోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలను, హెల్ప్‌లైన్లను అందుబాటులోకి తెచ్చింది.ప్రజలు తమ సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేద న్నారు. పారదర్శకతతో కూడిన సత్వర పరిష్కారాలను అందిస్తున్నామ న్నారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకులు,ఏటీఎంల వద్ద భద్రతను పటిష్టం చేయండి

- దొంగతనాలపై అప్రమత్తత,నివారణ చర్యలపై ప్రత్యేక అవగాహన

- అర్బన్ సీఐ శ్రీరామ్

పులివెందుల కదిలించే వార్త మే 18:

బ్యాంకులు,ఏటీఎం కేంద్రాలలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసుకోవాలని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ బ్యాంకు మేనేజర్లకు సూచించారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పట్టణంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో దొంగతనాలపై అప్రమత్తత,నివారణ చర్యలపై ఆయన ఒక ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రధానంగా క్రిమినల్స్,అటెన్షన్ డైవర్షన్ గ్యాంగుల బారిన పడేది అమాయక ప్రజలు,రైతులేనని గుర్తుచేశారు.ఇల్లు,పొలాలు తాకట్టు పెట్టి పెళ్లిళ్ల కోసం,ఇతర అవసరాల కోసం లోన్లు తీసుకుని వెళ్లే క్రమంలో అజాగ్రత్తగా ఉన్న సమయాల్లోనే ఇలాంటి దొంగతనాలు జరుగుతుంటాయన్నారు.?సమావేశంలో సీఐ శ్రీరామ్ తీసుకోవలసిన ముఖ్యమైన భద్రతా చర్యల గురించి వివరించారు.బ్యాంకు లోపల,బయట కేవలం సాధారణ కెమెరాలే కాకుండా,మనుషుల ముఖాలను స్పష్టంగా గుర్తించగలిగే (పేస్ రికగ్నిషన్) హై-క్వాలిటీ కెమెరాలను ఏర్పాటు చేయాలని దీనివల్ల అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను సులువుగా గుర్తించి నిరోధించవచ్చ న్నారు. బ్యాంకుల్లో భద్రతా అలారమ్‌లు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని ?బహుళ అంచెల భద్రత (మల్టీ - లేయర్ సెక్యూరిటీ ) ఏర్పాటు చేసుకోవాలని,ప్రొఫెషనల్ దొంగలు గ్యాస్ కట్టర్లతో స్ట్రాంగ్ రూమ్‌లను,లాకర్లను పగులగొట్టే ప్రమాదం ఉన్నందున కాంపౌండ్,గేట్లు,కిటికీల వద్ద టూ-త్రీ లేయర్స్ భద్రతను ఏర్పాటు చేసుకోవడం అవసరమని బ్యాంకులతో పాటు,ఏటీఎంల



వద్ద తప్పనిసరిగా 100% ఆక్టివ్ గా ఉండే సెక్యూరిటీ గార్డులను నియమించాలని పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు వచ్చినప్పుడు గార్డులు కూడా అప్రమత్తంగా ఉంటూ సహకరించాల న్నారు. బ్యాంకుల్లో భారీ మొత్తంలో నగదు డిపాజిట్లు,నిల్వలు ఉన్నప్పుడు ఆ సమాచారాన్ని పోలీసులకు కూడా ముందస్తుగా తెలియజేస్తే బీట్ పోలీసుల నిఘా ఉంచడానికి వీలవుతుంది.ఈ సమావేశంలో అర్బన్ ఎస్సైలు మధుసూదన్ రెడ్డి,తిమోతి మరియు పులివెందుల పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ బ్యాంకుల మేనేజర్లు,ప్రతినిధులు పాల్గొని పోలీసుల సూచనలపై సానుకూలంగా స్పందించారు.

# పులివెందుల పురపాలక సంఘంలో 40 కి పెరగనున్న వార్డుల సంఖ్య

- అభ్యంతరాలు,సలహాలకు 7 రోజుల గడువు

- మున్సిపల్ కమిషనర్ సి.ముని కుమార్

పులివెందుల కదిలించే వార్త మే 18:

పులివెందుల పురపాలక సంఘంలో వార్డుల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ๘ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జారీ చేసిన జీవో నెంబర్ 64 (తేదీ: 24.03.2026) ప్రకారం పురపాలక సంఘాలు,నగర పంచాయతీలలో ఎన్నికైన సభ్యుల సంఖ్యను (కౌన్సిల్ స్ట్రెంత్) సవరించారు. ఇందులో భాగంగా 60,000 దాటి 80,000 లోపు జనాభా ఉన్న పురపాలక సంఘాల కౌన్సిల్ సభ్యుల సంఖ్యను 40 కి పెంచాలని ప్రభుత్వం ఆదేశించిందని ?ఈ ఆదేశాల మేరకు గతంలో 33 వార్డులుగా ఉన్న పులివెందుల పురపాలక సంఘాన్ని ఇకపై 40 వార్డులుగా పెంచడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.కమిషనర్ ๘ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ (Roc.No.13032/2/2026/ఎ1-2, తేదీ: 01.04.2026 మరియు 25.04.2026) కు లోబడి,జనాభా మరియు ఓటర్ల సంఖ్య ప్రతిపాదికన ఈ విభజన ముసాయిదాను సిద్ధం చేశారని ?వార్డుల విభజనకు సంబంధించిన ఫారం-1 ను ప్రజల పరిశీలనార్థం పట్టణ పరిధిలోని పురపాలక సంఘ కార్యాలయం (మున్సిపల్ ఆఫీస్),?అన్ని వార్డు సచివాలయాలు, ఆర్డీఓ (RDO) కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, అర్బన్ పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,




పోస్ట్ ఆఫీస్,కోర్టు కార్యాలయం మరియు మెప్మా కార్యాలయాల నోటీస్ బోర్డులలో అందుబాటులో ఉంచారన్నారు.?ఈ ముసాయిదా వార్డు విభజన ప్రతిపాదనలపై ప్రజలకు ఏవైనా సూచనలు,సలహాలు లేదా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించవచ్చు అని మే 18, 2026 నుండి మే 24, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు 7 రోజుల వ్యవధిలో తమ అభ్యంతరాలను పులివెందుల పురపాలక సంఘ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు.

# రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలు

- పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం
- ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించండి
- మ్యానిఫెస్టోలో హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం
- పులివెందుల ఆర్డీవోకు వినతి పత్రం అందించిన వైకాపా నాయకులు





పులివెందుల కదిలించే వార్త మే 18

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ మరియు డీజిల్ ధరలు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతూ ప్రజలను ఆర్థికంగా చిన్నభిన్నం చేస్తున్నాయని, పెంచిన పెట్రోల్ మరియు డీజిల్ ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని పులివెందుల ఆర్డిఓ చిన్నయ్యకు వైకాపా నాయకులు వినతి పత్రం అందించారు. ఇటీవల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు మరియు డీజిల్ ధరలను పెంచడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పులివెందుల వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు ఇతర వైకాపా నాయకులు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు వాహనాలను లాగుతూ పెంచిన ధరలను తగ్గించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లి పెంచిన పెట్రోల్ మరియు డీజిల్ ధరలను తగ్గించాలని ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం ఆందోళనకర విషయమని ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించి, దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోలు, డీజిల్ విక్రయించడం జరుగుతోందని, ఇప్పుడు తగ్గించడం బదులు మరింతగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై భారీ భారం మోపడంతో పాటు, రైతాంగం మరియు రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్న కారణంగా పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెట్రోలు, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ పులివెందుల ఆర్డీవో కార్యాలయం నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆర్డీఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వైకాపాశ్రేణులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారూ! ఇచ్చిన హామీలకే దిక్కులేదు. మళ్ళీ వేలంపాట అవసరమా

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 18

ఇప్పటికే ఇచ్చిన హామీలకు దిక్కులేదు. ఈ పరిస్థితుల్లో మూడో బిడ్డ పుడితే 30,000 లు,నాలుగో బిడ్డ పుడితేరు 40,000 లు అని వేలంపాట పాడడం అవసరమా అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. సోమవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేటందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధానమని, దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా అందులో సగం హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని తులసి రెడ్డి అన్నారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పబడింది ఇంతవరకు మూడు రూపాయలు కూడా ఇవ్వలేదు. ఆడబిడ్డనిధి క్రింద 19-59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పబడింది.ఇంతవరకు అమలు కాలేదు. బీసీ,ఎస్సీ, ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పబడింది.ఇంతవరకు అతీగతీ లేదు. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు లభించడం లేదు. వ్యవసాయము గిట్టుబాటు కావడం లేదు.వ్యవసాయము దండుగ అనే పరిస్థితి వుంది. ఉద్యోగుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉండిపోయాయి.ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉడికిపోతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపు 10, 600 కోట్ల రూపాయలు ఉన్నాయి. కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మానసిక వేదనకు గురవుతున్నారు. దాదాపు 3 వేల కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయి. ఇచ్చిన హామీలను, పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించకుండా మూడో బిడ్డ పుడితేరు 30,000 లు,నాలుగో బిడ్డ పుడితే రు 40,000 లు అని వేలం పాట పాడడం ఏమాత్రం సమంజసం కాదు. ముఖ్యమంత్రి పునరాలోచించాలి అని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్టుంది ముఖ్యమంత్రి వైఖరి అని ఎద్దేవా చేశారు.

# ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

- ట్రాఫిక్ సీఐగా జి.ప్రసాద్ రావు బాధ్యతల స్వీకరణ




పులివెందుల అర్బన్ కదిలించే వార్త మే 18:

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారంపులివెందుల పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా జి.ప్రసాద్ రావు బాధ్యతలు చేపట్టారు.గతంలో విధులు నిర్వహిస్తున్న సీఐ శాంతి లాల్ రూరల్ (గ్రామీణ) సీఐ గా బదిలీ అయ్యారు. ఆ స్థానంలో పులివెందుల ట్రాఫిక్ సిఐగా జి.ప్రసాద్ సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ రావు మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని,ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన ట్రాఫిక్ సేవలు అందిం చేందుకు సిబ్బందితో కలిసి నిరంతరం కృషి చేసా మని ఆయన స్పష్టం చేశారు.పట్టణ ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు, వాహనదారులు సహకరిం చాలని కోరారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పోలీస్ అధికారులు,సిబ్బంది నూతన సీఐకి ఘనంగా స్వాగతం పలికి,పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యస్పదం.

- కడప వై స్ ఆర్ సి పి యువజన విభాగ ఉపాధ్యక్షులు రహంతుల్లా ఖాన్.




వేంపల్లె కదిలించే వార్త మే 18

పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యస్పదం అని రహమతుల్లా ఖాన్ అన్నారు. అతను మాట్లాడుతూ మీకు 2019 లో వచ్చింది ఒక సీటు, మీరు పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు , అది మరచిపోయి మీరు మమ్మల్ని ఎగతాళి చేయడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు.పవన్ కళ్యాణ్ మాకు వచ్చింది 11 సీట్లు అయిన మావి ఒక కోటి 40 లక్షల గొంతుకలు అది గుర్తుపెట్టుకో అని ఎద్దేవా చేశారు. అతను మాట్లాడుతూ మరి గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయిన తర్వాత కూడా జగన్ మీద ఎంత ఆవేశంతో ఊగిపోయావో మర్చిపోయావా అన్నారు.సవ లచ్చా హామీలిచ్చి అన్ని పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు ప్రభుత్వం ఏర్పడి మూడవ సంవత్సరం జరుగుతా ఉంది ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదు అంతా శూన్యం అన్నారు.పవన్ కళ్యాణ్ ఏమో పక్క రాష్ట్రంలో హీరో ముఖ్యమంత్రి అయితే మనకెందుకు ఊర్లో పెళ్లికి కుక్కల హడావిడి అని మీ అభిమానులను ఉద్దేశించి చెబుతున్నారు కానీ మీ అభిమానులేమో నిన్ను ముఖ్యమంత్రి గామేము చూడాలనుకుంటే నువ్వు మమ్మల్ని కుక్కలతో పోలుస్తావా నీకో దండం అంటున్నారు అంటున్నారని గుర్తు చేశారు.11 సీట్లు అంటూ మీరెంత అహంకార పూరితంగా మాట్లాడినా ప్రతిపక్షంగా ప్రజల తరపున మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. ముందు మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. లేదంటే ప్రజా తిరుగుబాటుకు తమిళనాడు ఎన్నికల్లో మాదిరి మీ కూటమి పార్టీ గాల్లో కలిసి పోవడం ఖాయమని రహంతుల్లా ఖాన్ పేర్కొనడం జరిగింది.

# చక్రాయపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం.



చక్రాయపేట కదిలించే వార్త మే 18

చక్రాయపేట మండలంలోని కొండప్పగారిపల్లి బ్రిడ్జి సమీపంలో అదుపుతప్పి ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. సోమవారం తెల్లవారుజామున రాయచోటి నుండి పులివెందులకు వెళ్లుతుండగా ప్రమాదం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పులివెందులోని నగరి గుట్ట కు చెందిన బుక్కే మహేష్ నాయక్, కల్లా దీపిక మృత్యువాత పడ్డారు. ముఖ్య మహేష్ నాయక్ వేంపల్లెలోని శ్రీరామ్ నగర్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.ప్రమాద ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. . ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. శవ పరీక్షల కోసం మృతులను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలి.

**- ఎస్ఐ తిరుపాల్ నాయక్.**



వేంపల్లె కదిలించే వార్త మే 18

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని పులివెందుల రోడ్డులోని గంటన్న బట్టీల సమీపంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ , ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనాథ్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, డ్రైవర్ డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

## ఈ నెల 24 వరకు వార్డుల పునర్విభజన ముసాయిదాపై సలహాలు, సూచనల స్వీకరణ.కమిషనర్ ఎఫ్.ఏ.సిశారదా దేవి.





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 18 మే

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24వ తేదీ జారీ చేసిన జీవో నెంబర్ 570, సిడిఎంఏ వారి ఉత్తర్వులు తేదీ.25-04-2026 ఆర్ఓసి నం.13032/2/2026/ఎ1-1 మేరకు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 50 ఎన్నికల వార్డులను 66 వార్డులుగా పునర్విభజనకు సంబంధించి ప్రతిపాదిత ముసాయిదాను సోమవారం నుండి ప్రచురించినట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎఫ్.ఏ.సి శారదా దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుల సరిహద్దులతో కూడిన ప్రతిపాదిత ముసాయిదాను అధికారికంగా ప్రచురించి, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ ముసాయిదాను రూపొందించినట్లు పేర్కొన్నారు. ముసాయిదాపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు ఏవైనా ఉంటే ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నగరపాలక కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగంకు వ్రాతపూర్వకంగా సమర్పించాలని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) ఆ ప్రకటనలో కోరారు.

## సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

**- సీఐ టి.నరసింహులు.**





వేంపల్లె కదిలించే వార్త మే 18

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం సీఐ నరసింహులు తన సిబ్బందితో కలిసి రామిరెడ్డిపల్లి మరియు ముత్తుకూరు గ్రామాలలో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి, జూదం, తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేంపల్లె మండలంలోని పలు గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ టి.నరసింహులు సూచించారు.

## మెడికల్ షాపుల బంద్ కార్యక్రమాలపై పునరాలోచించాలి

**- పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలం ధ్రువ కుమార్ రెడ్డి**




పులివెందుల కదిలించే వార్త మే 18

మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా మెడికల్ షాప్ లు నిరసన వ్యక్తం చేస్తూ బంద్ కు పిలుపునిచ్చే నిర్ణయాన్ని పునరాలోచించాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జ్ (సమన్వయకర్త )మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ మందుల అమ్మకాలు, భారీ డిస్కౌంట్లు, నకిలీ మందులను నియంత్రించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టులు బందుకు పిలుపునివ్వడాన్ని ఆయన ఆక్షేపిస్తూ బంద్ రోజు ప్రజలకు, రోగులకు మందులు అందుబాటులో లేక ఎన్ని ఇబ్బందులు పడుతారో ఓ సారి ఆలోచించాలని, బంద్ పాటించకుండా సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలే తప్ప? ఇలా బంద్ పాటించడం సరికాదని ఆ రోజు రోగులకు మందులు దొరకకుండా ఎన్ని ఇబ్బందులు పడుతారో ఓ సారి ఆలోచించాలని, ఏ ఒక్కరికీ ఇబ్బంది కలిగిన కాంగ్రెస్ పార్టీ తరఫున ధర్నా నిర్వహించి వారి చర్యలను ప్రశ్నిస్తామని తెలియజేశారు.

# శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 21 నుంచి 31 బ్రహ్మోత్సవాలు

**- దివ్య సుగంధ జలాలతో ఆలయ శుద్ధి**

**- పవిత్ర పరిమళాలతో పుణ్యక్షేత్రం పరవశం**





తిరుపతి కదిలించే వార్త 18 మే

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సోమవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వహించారు. మే 23 నుండి 31వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు సంప్రదాయబద్ధంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధితో పాటు శ్రీ పార్థసారథి స్వామివారి సన్నిధి, శ్రీఆండాళ్ అమ్మవారి ఆలయం, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ పుండరీకవల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణాలను పవిత్ర జలాలతో శుద్ధి చేశారు.అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తి పరిమళాలతో నిండిపోయింది.తదనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారుఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాస దీక్షితులు, ఆలయ ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్, అర్చక బృందం పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 42 వినతులు.

**- డిప్యూటీ కమిషనర్ అమరయ్య.**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 18 మే

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 26మంది వినతులు సమర్పించగా, 15మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తాతా నగర్ నందు అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, లీలామహల్ సమీపంలోని పిఎస్ 4 వద్ద రోడ్డు సైడ్ అక్రమ నిర్మాణలను పరిశీలించాలని, ప్రగతి నగర్ లో రోడ్డు పైన బోర్ వేస్తున్నారు పరిశీలించాలని, పడిపోయేందుకు సిద్ధంగా ప్రమాధాకరంగా ఉన్న చెట్టు తొలగించాలని, మధురా లాడ్జి నిర్మించి 56సంవత్సరాలు అవుతున్నది పునర్నిర్మానికి అనుమతి ఇవ్వాలని, గొల్లవాణిగుంటలో బోటింగ్, సుందరీకరణ చేయాలని, వరదరాజ నగర్ నందు వర్షపు నీరు ఆగిపోతున్నది వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని, అంకుర హాస్పిటల్ రోడ్డు నందు చెట్లకు నీరు పట్టాలని, చెత్త శుభ్రం చేయాలని, వైకుంఠపురం వద్ద కాలువలు మారమ్మత్తులు చేయాలని కోరారు. భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# కక్షలు మానండి ఆత్మీయంగా జీవిద్దాం..

**- మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం...**

**- వేముల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్**






వేముల కదిలించే వార్త మే 18

ఆత్మీయంగా జీవిద్దాం.. మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం అని వేముల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి వేముల మండలంలోని పెద్ద జూటూరు గ్రామంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ కక్షల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంపై పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో 'మేలుకొలుపు' నాటక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.హెడ్ కానిస్టేబుల్ జి. నరసరామ్ బృందం గ్రామ ప్రజలకు నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తూ, కక్షలకు దూరంగా ఉండి పిల్లలకు మంచి విద్య అందించాలని సూచించారు. అలాగే వ్యవసాయ రంగంలో ఆధునిక సేద్య విధానాలను అనుసరించి మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పోక్సో చట్టం, పిల్లల భద్రత, బాల్య వివాహాల నివారణ, ఈవ్ టీజింగ్, డయల్-112 సేవలు, రహదారి భద్రత, సోషల్ మీడియా ఓ సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు. కళాజాత బృందం ప్రదర్శించిన 'మేలుకొలుపు' నాటకం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# రుయా ఆసుపత్రి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నూతన కమిటీ ఎన్నుకున్నారు

**- అధ్యక్షుడు సి. మధుబాబు .ప్రధాన కార్యదర్శిగా ఏ. నరసింహులు . కోశాధికారిగా ఏ. దయాసాగర్ నియమించారు**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 మే

తిరుపతిలోని రుయా ఆసుపత్రి ప్రాంగణంలోని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధ కార్యాలయంలో యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్ హాజరై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆసుపత్రిలో పని పరిస్థితులు, సిబ్బంది కొరత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సి. మధుబాబు, ప్రధాన కార్యదర్శిగా ఏ. నరసింహులు, కోశాధికారిగా ఏ. దయాసాగర్ ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా కందారపు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె. వేణుగోపాల్, గౌరవ సలహాదారులుగా బి. గురవయ్య, కార్యదర్శిగా రమేష్‌తో పాటు మరో 11 మందిని నూతన ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకోవడం జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన కె. వేణుగోపాల్, సుమారు 1600 పడకల సామర్థ్యం కలిగిన రాయలసీమ జిల్లాలకు ప్రామాణిక వైద్య సేవలు అందిస్తున్న అతిపెద్ద ఆసుపత్రి అయిన రుయాలో ఎంఎన్ఓలు, ఎఫ్ఎన్ఓల కొరత తీవ్రంగా ఉందన్నారు. తగిన సిబ్బంది లేకపోవడంతో కేవలం 83 మంది ఉద్యోగులతోనే భారీ పనిభారం మోపుతున్నారని, దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అవసరమైన మేరకు సిబ్బంది నియామకాలు చేపట్టి కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, సిబ్బంది పెంపు, పని పరిస్థితుల మెరుగుదల కోసం నూతన కమిటీ రాజీలేని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమిస్తూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

యూనియన్ సభ్య లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఈ నూతన నాయ కత్వం కార్మిక సమస్యలపై మరింత సమర్థవంతంగా పోరాడి న్యాయమైన డిమాండ్ల సాధనలో ముందుంటుందని సీఐటీయూ ఆశాభావం వ్యక్తం చేసింది.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త మే 18



పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ రిజిష్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ సాదర స్వాగతం



తిరుపతి కదిలించే వార్త మే 18

తిరుపతిలో సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ రేణిగుంట ఎయిర్పోర్ట్ లో సాదర స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు తదితరులు జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ స్వాగతం పలికిన వారిలో టిడిపి నాయకులు పుష్పవతి రజినీకాంత్ నాయుడు బుల్లెట్ రమణ కోడూరు బాలసుబ్రమణ్యం కృష్ణ యాదవ్ ఉన్నారు

## 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో డ్రోన్ సాంకేతికతపై అవగాహన కార్యక్రమం




కడప మే 18 కదిలించే వార్త

కడప నగరంలోని తెలుగు గంగా కాలనీలో 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా ఎన్.సి.సి క్యాడెట్లకు "డ్రోన్ సాంకేతికత మరియు వాటి వినియోగం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్, 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, శత్రువుల కదలికలను పసిగట్టడానికి ప్రమాదకర ప్రాంతాలలో నిఘా పెట్టడంలో డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యల్లో అత్యవసర సమయాల్లో మారుమూల ప్రాంతాలకు రక్త నమూనాలు, మందులు, వ్యాక్సిన్లను త్వరగా చేరవేయడానికి డ్రోన్లు ఉపయోగపడతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్ డాక్టర్ నీలయ్య, లెఫ్టినెంట్ నాగ శేషాద్రి, కిరణ్ కుమార్, జయచంద్రబాబు, సురేంద్ర నాయక్, చిరంజీవి, శామ్యూల్, మహబూబ్ బాషా, పరేడ్ శిక్షకులు సుబేదార్ సునీల్ కుమార్ మాలిక్, సుబేదార్ అనిల్ కుమార్, దిలీప్ పాల్, బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది సరస్వతి, మల్లేశ్వరి, పుష్ప రాజ్, రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ తదితరులు మరియు సీనియర్ క్యాడెట్ దిలీప్ పాల్గొన్నారు.

## రక్త పోటు నియంత్రణతో జీవనశైలి వ్యాధులు దూరం...... ఇంచార్జ్ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి




అనంతపురం, కదిలించే వార్త, మే 18 :

హైపర్ టెన్షన్ అదుపులో ఉంచడం ద్వారా గుండె జబ్బులు మూత్రపిండాల వ్యాధులు చిరాకు జీవితం నుండి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రక్తపోటు నియంత్రణ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో అవగాహన గోడ పత్రికను ఆయన ప్రారంభించారు. రక్తపోటు నియంత్రణ కోసం తరచూ బిపి పరీక్షలు చేయించుకోవాలని , బీపీని అదుపులో ఉంచుకోవడం ద్వారా ప్రశాంత జీవనం, గుండె, కిడ్నీ జబ్బులకు దూరంగా సంతోషకర జీవనశీ సాధ్యమని ఆయన చెప్పారు. గతంలో పట్టణం,నగరంలోని జీవనశైలి వల్ల వ్యాపించే అధిక రక్తపోటు యాంత్రిక జీవనం వల్ల గ్రామాల్లో కూడా ప్రవేశించింది అని చెప్పారు. ప్రతి రోజు వ్యాయాయం, ధ్యానం, ఉప్పు మసాలా తక్కువగా ఉన్న సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం ద్వారా బిపి నియంత్రశీచవచ్చని చెప్పారు. బీపీ ఉన్న సందర్భంలో నియంత్రణ మాత్రలు, జీవనశైలిలో మార్పులు, తరచూ పరీక్షించుకోవడం తప్పనిసరి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి పి వైద్యాధికారి విష్ణుమూర్తి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై వైసీపీ నాయకులు పోరు బాట చేయాలి

- జగన్ హయాంలోనే ఏపీలో పొరుగు రాష్ట్రాల కంటే అధిక ధరలు
- "ప్రస్తుతం ధరలు పెంచింది రాష్ట్రం కాదు కేంద్రమే
- "వ్యాట్‌తో ప్రజల జేబులు ఖాళీ చేసిన జగన్
- తూగుట్ల మధు సూదన్ రెడ్డి ఘాటు విమర్శలు"




పులివెందుల కదిలించే వార్త మే 18

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడంతో కేంద్ర ప్రభుత్వం ధరలను సవరించిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నాలు చేయాలనుకుంటే ముందుగా తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో జరిగిన ధరల పెంపుపై పోరాటం చేయాలని సూచించారు.జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ధర లీటరుకు రూ.110 వరకు ఉంటే అదే సమయంలో పొరుగు రాష్ట్రాలైన కర్ణాటకలో రూ.103, తమిళనాడులో రూ.101 మాత్రమే ఉండేదని తెలిపారు. అలాగే డీజిల్ ధర కూడా ఆంధ్రప్రదేశ్‌లో లీటరుకు రూ.98 ఉండగా, కర్ణాటకలో రూ.91, తమిళనాడులో రూ.92 మాత్రమే ఉండేదన్నారు.పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉండటానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం విధించిన అధిక వ్యాట్ పన్నులేనని ఆరోపించారు. లీటర్‌కు అదనంగా సుమారు రూ.4 వ్యాట్ విధించడంతో పాటు, ప్రత్యేక సెస్ రూపంలో మరో రూపాయి వసూలు చేయడం వల్ల ప్రజలపై భారం పడిందన్నారు. ప్రస్తుతం ధరల పెంపు బాధాకరమే అయినప్పటికీ, గతంలో ప్రజలపై అధిక భారం మోపిన వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం సమంజసం కాదని, వారికి నైతిక హక్కు లేదని తూగుట్ల మధుసూదన్ రెడ్డి విమర్శించారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్-1లో పింక్ బస్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 18 మే

తిరుపతిలోశ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి ఇందిరానగర్-1 సచివాలయంలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం జరిగింది. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ ప్రొఫెసర్ మరియు పింక్ బస్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ అంజు డి ఆదె మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శివసంతోష్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుల్లెట్ రమణ, విశ్వనాథం, రాజారామ్, ప్రకాశం రోడ్ అర్బన్ పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్రాంతి కుమార్, పింక్ బస్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు జయంతి, విజయలక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగాూూూూ కార్యక్రమం

- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, IPS

చిత్తూరు కదిలించే వార్త మే 18

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మే 19, 20 తేదీలలో కుప్పం పట్టణంలో జరగనున్న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేయుచున్న సందర్భంగా, చిత్తూరు జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్, ూూూ పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్ ప్రాంతం, సి.యం గారి నివాస ప్రాంతం, గంగమ్మ గుడి వంటి కీలక ప్రదేశాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్ని మాపక చర్యలు, బారికేడింగ్, వైద్య సేవల సమకూర్పు, రూట్ మ్యాప్ లభ్యత, ట్రాఫిక్ నియంత్రణ, జనసామూహిక నియంత్రణ చర్యలపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటించే గంగమ్మ దేవాలయం, నివాసం ఉండే కడపల్లె ప్రాంతం వంటివి ప్రత్యేక భద్రతా ప్రాంతాలుగా గుర్తించి సమగ్ర పరిశీలన చేయడమైంది.ఈ కార్యక్రమంలో చిత్తూరు పోలీసులు ప్రతి స్థాయిలో సమన్వయంతో పని చేస్తూ అన్ని విభాగాలతో సమర్థవంతమైన ప్రణాళికను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఫైర్ సర్వీసులు, ఆరోగ్య సేవలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పోలీస్ బందోబస్తు, డ్రోన్ మానిటరింగ్, విఐపి మూమెంట్స్ వంటి అంశాల్లో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.ఈ ూూూ కార్యక్రమంలో ూూూ డా. తరుణ్ పహ్వా, ూూూ, అడిషనల్ ఎస్పీ లు శ్రీ రాజశేఖర్ రాజు, శ్రీ దేవదాస్, కుప్పం ూూూ శ్రీ పార్థసారధి, ఫైర్ ఆఫీసర్, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితర అధికారులు పాల్గొన్నారు.



# పోలీస్ సిబ్బంది పిల్లల విద్యా ప్రతిభకు ఘన సన్మానం.

- పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, నగదు బహుమతుల ప్రదానం.
- విద్యార్థుల విజయాలను అభినందించిన రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు. హోం మంత్రి
- "తల్లిదండ్రుల కష్టానికి పిల్లలు ఇచ్చే గొప్ప బహుమతి చదువే" జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు
- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచన.





తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 18 మే

తిరుపతి, శ్రీకాళహస్తిలో ఇటీవల నిర్వహించిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట మార్కులు సాధించిన పోలీస్ సిబ్బంది పిల్లలను రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ . రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత. స్థానిక శాసన సభ్యులు శ్రీ బొజ్జల సుదీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు తదితరులు సంయుక్తంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు మరియు నగదు బహుమతులను అందజేసి వారి కృషిని అభినందించారు. విధి నిర్వహణలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండే పోలీస్ సిబ్బంది తమ కుటుంబ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తూ పిల్లలకు ఉత్తమ విద్య అందించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఫలితాలు వారి కృషికి, తల్లిదండ్రుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యనే వ్యక్తిత్వ వికాసానికి, సమాజాభివృద్ధికి ప్రధాన ఆధారమని తెలిపారు.పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిడులు, సవాళ్లు ఎదుర్కొంటూనే తమ పిల్లల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధన వంటి విలువలు విద్యార్థులను విజయపథంలో నడిపిస్తాయని తెలిపారు. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా మంచి వ్యక్తిత్వం, సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో రాష్ట్రం, దేశానికి సేవ చేసే స్థాయికి ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు..జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపీఎస్. మాట్లాడుతూ,తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేస్తుంటారు. ఆ కష్టానికి పిల్లలు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి ఏదైనా ఉంటే అది మంచి చదువు, మంచి ప్రవర్తనే. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని సూచించారు. అలాగే విద్యార్థులు సాధించిన విజయాలు పోలీస్ కుటుంబాలకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో సివిల్స్, వైద్య, ఇంజినీరింగ్, సైన్స్ తదితర రంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్తేజం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం కృషి చేద్దాం..

- ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ గజ్జెల కరుణ


కడప/వేములవాడ మే 18 కదిలించే వార్త

సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ గజ్జెల కరుణ సోమవారం వేములవాడలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ మానవ హక్కులు అంటే జాతి,కుల, లింగం, మతం, భాష, జాతీయతతో సంబంధం లేకుండా, ప్రతి మనిషికి పుట్టుకతోనే సంక్రమించే ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలు ఉంటాయని పేర్కొన్నారు. ఇవి గౌరవం, సమానత్వం, న్యాయంపై ఆధారపడి ఉంటాయన్నారు. జీవించే హక్కు, స్వేచ్ఛ, బానిసత్వం నుండి విముక్తి, వాక్ స్వాతంత్ర్యం వంటివి ఇందులో ముఖ్యమైనవి అని తెలిపారు. ఇవి ప్రభుత్వం కల్పించేవి కావు, మనిషిగా పుట్టినందుకు సహజంగానే లభిస్తాయని తెలిపారు. జీవించే హక్కు, హింస నుండి రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ, వివక్ష లేని సమానత్వం కోసం మనమందరం కృషి చేయాలని సూచించారు. తమ జాతీయ చైర్మన్ డా.




కొప్పుల విజయ్ కుమార్ సామాజిక సేవ, సామాజిక న్యాయం కోసం అనగారిన వర్గాలు, బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయ సహాయం అందిస్తూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ, సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, మనమందరం కూడా అదే తరహాలో పని చేయాలని ప్రజలకు సూచించారు. నేటి కాలంలో చాలామంది తప్పుడు కేసులు పెట్టి ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆలా చేయడం కూడా ఒక నేరం అని అన్నారు. న్యాయస్థానంలో ఆధారాలు సరిగ్గా చూపిస్తే తప్పుడు కేసులు పెట్టిన వారికి శిక్షలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ న్యాయస్థానాలను, చట్టాలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. కొమరవ్వ, కె. ఎల్లమ్మ, కె. కరుణ, పి. శంకరమ్మ, పి. బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-139



స్వప్నమాత్రేణ న సిధ్యేత్ కార్యం కర్మవివర్జితం ।
ఉద్యమేన హి లోకే?స్మిన్ సఫలత్వం ప్రపద్యతే ॥
తాత్పర్యం.

కేవలం కలలు కనడం సరిపోదు.వాటిని నిజం చేయడానికి కృషి అవసరం.శ్రమ లేకుండా ఫలితం రాదు.ఉద్యమం అవకాశాలను తెస్తుంది.ప్రయత్నం విజయానికి పునాది.అలసత్వం అభివృద్ధిని ఆపుతుంది.కావున అలసత్వం వీడి పట్టుదలతో ముందుకు సాగాలి.కృషియే కలలను సాకారం చేస్తుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**- జోనల్ కో-ఆర్డినేటర్ గా ఎంపికైన నేపథ్యంలో మర్యాదపూర్వక భేటి**

**- పార్టీలో తాజా పరిస్థితుల గురించి చర్చించిన ఎమ్మెల్యే, కో-ఆర్డినేటర్**

**- శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సమర్థవంతంగా పని చేస్తుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం, కదిలించే వార్త, మే 18 :

ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడైన రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని మూడు రోజుల క్రితం అధిష్టానం జోనల్ కో-ఆర్డినేటర్ గా నియమించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇద్దరు నేతలు అర్బన్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. ఇటీవల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేశారని.. కార్యక్రమం బాగా నిర్వహించారని శ్రీనివాసరెడ్డి అన్నారు. భవిష్యత్ లో కూడా అందరం ఐక్యంగా పని చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కైవసం చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కడప జిల్లాలో ఎంతో ప్రతికూలమైన పరిస్థితుల్లో కూడా రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి బలంగా నిలబడ్డారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటూ విజయం సాధించడం సాధారణ విషయం కాదన్నారు. జిల్లా పరిస్థితుల గురించి ఆయనకు పూర్తి అవగాహన ఉందని.. ఆయన నాయకత్వంలో పార్టీ సమర్థవంతంగా పని చేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

## పిజిఆర్ఎస్ వేదికగా మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కదిలించే వార్త, మే 18 :

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి ఒక విభిన్న ప్రతిభావంతుడు తన సమస్యను విన్నవించు కోవడానికి వచ్చారు. అతని పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గారు తక్షణమే స్పందించారు. సమస్యను అక్కడికక్కడే పరిష్కరించి, వెంటనే ట్రై సైకిల్‌ను మంజూరు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సదరు విభిన్న ప్రతిభావంతునికి ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ (ఏడీ) అర్చన గారు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**





పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 18:

పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ డిఆర్వో కొండయ్య , ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 365 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

**ఈ-స్కూటర్ పై కలెక్టరేట్‌కు చేరుకున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్.....**

**- ఇంధన పొదుపులో భాగంగా సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ఎలక్ట్రిక్ వాహనంలో కలెక్టరేట్ వచ్చి హాజరైన కలెక్టర్....**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 18:

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ చర్యలు చేపట్టారు.డీజిల్, పెట్రోల్ వాడకాన్ని తగ్గించి, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలనే సందేశంతో ఆయన 'నో వెహికల్ డే' (చీశీ ఎవష్త్రఱఛశ్రీవ ఖుఎ) పాటించారు. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు స్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుకుంటూ వచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ౡ+=ూ) కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భవిష్యత్తు తరాలకు ఇంధనాన్ని ఆదా చేయడానికి ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒక్క రోజైనా వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టి, ఎలక్ట్రిక్ వాహనాలను లేదా ప్రజా రవాణాను వినియోగించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ స్వయంగా ఈ-స్కూటర్‌పై రావడంపై కలెక్టరేట్ సిబ్బంది, ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# మహిళల భద్రత - అనంతపురం పోలీసుల ప్రథమ ప్రాధాన్యత

**- మహిళల రక్షణకు 'శక్తి' కవచం ... జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాల ముమ్మర అవేర్‌నెస్**





**అనంతపురం, కదిలించే వార్త, మే 18 :**

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ౹ూా ఆదేశాలతో... జిల్లాలోని ఐదు సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న 'శక్తి టీమ్స్' ఈరోజు జిల్లా వ్యాప్తంజా మహిళలు, చిన్నారుల భద్రతపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలతో హోరెత్తించాయి. శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి అవగాహనలి : ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కాలేజీలు మరియు రద్దీగా ఉండే ప్రాంతాల్లో శక్తి టీమ్స్ విస్తృతంగా పర్యటించాయి. మహిళలు, యువతుల స్మార్ట్‌ఫోన్లలో 'శక్తి యాప్' లైవ్‌గా ఇన్‌స్టాల్ చేయించి, ఆపద సమయంలో దాన్ని ఎలా ఆపరేట్ చేయాలో ప్రాక్టికల్‌గా చూపించారు. రద్దీ ప్రదేశాలలో గట్టి నిఘాలి : రద్దీ ప్రదేశాల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై, వేధింపులకు గురిచేసే వారిపై శక్తి టీమ్స్ నిరంతర నిఘా పెట్టాయి. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ కల్పిస్తున్న అత్యాధునిక సాంకేతిక సదుపాయాల గురించి వివరించారు.నిమిషాల వ్యవధిలోనే రక్షణలి : ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే 'శక్తి యాప్' బటన్ నొక్కాలని లేదా లి'డయల్ 100/ 112'లికు కాల్ చేయాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే నిమిషాల వ్యవధిలోనే పోలీసులు మీ వద్దకు చేరుకుంటారని స్పష్టం చేశారు. రక్షణ కవచంలా 'శక్తి యాప్‌లి ': సాంకేతికతతో కూడిన 'శక్తి యాప్' ప్రతి మహిళకు ఒక అదృశ్య రక్షణ కవచం లాంటిదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థిని తమ ఫోన్లలో ఈ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కళ్యాణదుర్గం నియోజకవర్గం... కుందిర్పి మండల కేంద్రం

**మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం**

**- స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్ డ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన**





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 18 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ౹ూా ఆదేశాల మేరకు... కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో కుందిర్పి మండల కేంద్రంలో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్య ఉద్దేశంలి : గ్రామీణ మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం.

### అవగాహన కల్పించిన ముఖ్యాంశాలు

కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులు మహిళలకు, చిన్నారులకు ఉపయోగపడే పలు కీలక విషయాలపై సుదీర్ఘంగా వివరించారు:రక్షణ వ్యవస్థలు : 'స్త్రీరక్ష పోర్టల్', 'శక్తి టీమ్' సేవలు మరియు పోలీస్ స్టేషన్లలో లభించే అత్యవసర సేవల వినియోగం.నేరాలపై అప్రమత్తత: గృహహింస, మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు మరియు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు.సాంకేతిక భద్రతలి : అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదు.

### చట్టపరమైన హక్కులు:

పోక్సో (౹ూజుూ) చట్టం, మహిళల ఆస్తి హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండటం.మహిళలకు పోలీస్ శాఖ సూచనలు"మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలి. చట్టం మీకు పూర్తి రక్షణ కల్పిస్తుంది."ప్రయాణాల్లో లేదా కొత్త ప్రదేశాల్లో ఉన్నప్పుడు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.వేధింపులు లేదా అసభ్య ప్రవర్తన ఎదురైనప్పుడు ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఫిర్యాదు చేయాలి.సురక్షితమైన సమాజ నిర్మాణంలో మహిళలు కూడా తమ హక్కులను తెలుసుకుని భాగస్వాములు కావాలి.

### అత్యవసర సహాయం కోసం

అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సమస్య ఎదురైతే వెంటనే కింది మార్గాల ద్వారా సంప్రదించవచ్చు: అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్: డయల్ 100/112

### స్థానిక రక్షణ: సంబంధిత పరిధిలోని పోలీస్ స్టేషన్.

ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలకంటేశ్వర కుందుర్పి ఎస్ ఐ మహేష్,కంబదూరు ఎస్ ఐ లోకేష్ బ్రహ్మసముద్రం ఎస్ ఐ సాయి కుమార్, శెట్టూరు ఎస్ ఐ సుమన్,వీజూూ లక్ష్మీదేవి, తిప్పేస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తరుణ సాయి,వెలుగు సంఘం యానిమేటర్లు, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు మీడియా మిత్రులు తదితరలు పాల్గొన్నారు.

# PGRS అర్జీల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయం ..

# 133 పిటిషన్లు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS







**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 18 :**

త్వరితగతిన పరిష్కారంలి : చట్టపరిధిలో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ.133 అర్జీల స్వీకరణలి : సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్' (PGRS) లో స్వయంగా బాధితుల నుండి వినతులు స్వీకరించిన ఎస్పీ.క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలులి : అర్జీదారుల సమస్యలను ఓపికగా విని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఫోన్ మరియు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణ ఆదేశాలు జారీ.ఉచిత భోజన వసతిలి :ౡ+=ూ కు విచ్చేసిన అర్జీదారులు మరియు వారి సహాయకుల సౌకర్యార్థం ఇస్కాన్ (ISKCON) సంస్థ సహకారంతో ఉచిత భోజన సౌకర్యం. పోలీసుల సేవా దృక్పథంలి : మానవీయ కోణంలో అర్జీదారులకు, వారి కుటుంబ సభ్యులకు స్వయంగా భోజనాలు వడ్డించిన పోలీస్ అధికారులు. పోలీసుల సానుకూల స్పందన, ఆతిథ్యంపై ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు. పాల్గొన్న అధికారులులి : ఈకార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది.

# పుటకాల హరి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన నాయకుల డిమాండ్

**- వికలాంగ దళిత మహిళ డబ్బులు తిరిగి ఇవ్వాలి న్యాయం చేయకపోతే ఇంటి ని ముట్టడి చేస్తామని ఆగ్రహం**

**అనంతపురం జిల్లా, ఎల్లనూరు మండలం, కదిలించే వార్త, మే 18 :**





అనంతపురం జిల్లా, ఎల్లనూరు మండలం: ఎల్లనూరు మండలం గడ్డం వారిపల్లికి చెందిన గంగరాజు తన వికలాంగ కుమార్తె వద్ద ఉన్న రూ.5 లక్షల 70 వేల రూపాయలను తన స్నేహితుడు పుటకాల అంకన్నకు ప్రాంసరి నోటు రాయించుకుని అప్పుగా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఈ ఏడాది జనవరి నెలలో అంకన్న అకాల మరణం చెందడంతో, ఆ డబ్బుల కోసం ఆయన వారసుడైన పుటకాల హరిని పలుమార్లు సంప్రదించినప్పటికీ నాలుగు నెలలుగా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, వికలాంగురాలైన తమ కుమార్తె భవిష్యత్తు కోసం పెన్షన్ రూపంలో వచ్చిన డబ్బులను పోగు చేసి దాచుకున్నామని, ఇప్పుడు ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు అడగడానికి వెళ్లిన సమయంలో కులం పేరుతో దూషించడంతో పాటు అవమానకరంగా ప్రవర్తించారని ఆరోపించారు.ఈ ఘటనపై బహుజన సంఘాల నాయకులకు సంప్రదించగా, శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు మరియు బహుజన నాయకుడు నరేష్ మీడియా ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. బాధితురాలికి న్యాయం చేయాలని ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.మీడియాతో మాట్లాడిన వారు, పుటకాల హరి వెంటనే బాధిత కుటుంబానికి డబ్బులు తిరిగి ఇవ్వాలని, లేని పక్షంలో ఆయన ఇంటిని ముట్టడించి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పేద దళిత వికలాంగ మహిళకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని, ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో పోలీసులు కూడా సహకరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఒక బ్రాంచ్ పర్మిషన్ తీసుకొని రెండు మూడు బ్రాంచ్లు నడుపుతున్న ఎస్సార్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి
- నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ప్లాస్మా జూనియర్ కాలేజ్ ను సీజ్ చేయాలి
- నగరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ పర్మిషన్ లేకుండా నడుపుతు,, అదునపు సెక్షన్లు నిర్వహిస్తున్న బ్రాంచ్ లను సీజ్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి



**అనంతపురం, కదిలించే వార్త, మే 18 :**
అనంతపురం అర్బన్: అనంతపురం నగరంలో శ్రీ చైతన్య ఎస్సార్ ప్లాస్మా విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తామన్నారు వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య విద్యా సంస్థలు అనుమతులు లేకుండా నడుపుతున్నారు, వాటిపైన విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. నగరంలో ఉన్నటువంటి 10 బ్రాంచ్లలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఏ బ్రాంచ్ కు కూడా అనుమతు లేకపోయినా నిర్వహిస్తా ఉన్నారు. వాటితో పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఒక సెక్షన్కు పర్మిషన్ తీసుకొని అదునపు సెక్షన్లు పర్మిషన్ తీసుకోకుండా నగరంలో ప్రతి బ్రాంచ్ లోను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు వసూలు చేయకుండా వాటికి రెట్టింపు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా టీచింగ్ ఫ్యాకల్టీ లేకుండా ట్యూటర్లను ఏర్పాటు చేసుకొని విద్యాసంస్థలను నిర్వహిస్తామన్నారు .శ్రీ చైతన్య విద్యా సంస్థల పైన లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. ఎస్ ఆర్ జూనియర్ కళాశాల అనంతపురం నగరంలో ఒక్క బ్రాంచ్కు అనుమతి తీసుకుని రెండు మూడు బ్రాంచ్లు నిర్వహిస్తా ఉన్నారు. ఇప్పటికే నూతన బ్రాంచ్ నిర్మాణం చేపట్టి అడ్మిషన్లు ప్రారంభమంటూ ప్రచారం నిర్వహిస్తూ కొత్త బ్రాంచ్లలో విద్యార్థులను అడ్మిషన్ చేస్తున్నారు.ఇంతవరకు అనుమతి కూడా తీసుకోలేదు.ఎస్.ఆర్ జూనియర్ కళాశాల యాజమాన్యులు విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి కళాశాలలో చేరకముందు ఒక ఫీజు చేరిన తర్వాత రకరకాల పేర్లతో మరొక ఫీజు వసూలు చేస్తూ తల్లితండ్రుల నుండి వేల రూపాయలు దండుకుంటున్నారు. పుస్తకాల పేర్లతో హాట్ వాటర్ పేరుతో యూనిఫాంలో పేరుతో కాశం డిపాజిట్ పేరుతో బస్సులు చేస్తూ వీటిలో ఏ ఒక్కటి కూడా విద్యార్థులకు సక్రమంగా ఇవ్వకుండా హాట్ వాటర్ మాకు ఇవ్వలేదు అన్న డిపాజిట్ మేము వాడలేదు అన్న నాకు సంబంధం లేదు అవి రిటర్న్ రావు పై అధికారులతో మాట్లాడి చెల్లిస్తామంటారు అంతలోపు విద్యార్థులు అవి మర్చిపోయా పరిస్థితి ఏర్పడింది నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఎస్ఆర్ జూనియర్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా లక్షల రూపాయలు పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్న ప్లాస్మా జూనియర్ కళాశాల. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు గానీ ఎక్కడ లేవు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ వేళ్ళ రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్లాస్మా జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై 'అనంత'లో ఆందోళన












**అనంతపురం, కదిలించే వార్త, మే 18 :**
పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆందోళన నగరంలోని లలిత కళాపరిషత్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బైఠాయింపు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసిన వైఎస్ఆర్సీపీ నాయకులు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఉన్నాయన్న వైసీపీ నాయకులు ఇంధన ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలబతుకు భారమైందని మండిపాటుఅధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని ప్రచారం చేసిన చంద్రబాబు, లోకేష్.. రెండేళ్లలో ధరలు తగ్గించకపోగా పెంచేశారని ఆగ్రహంపెరిగిన ఇంధన ధరల కారణంగా ఏటా రాష్ట్ర ప్రజలపై రూ. 3600 కోట్ల అదనపు భారం పడుతోందని మండిపాటు తక్షణం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్.. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.



# ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- ఎన్డీఏ కార్యాలయంలో వినతులు... వెంటనే రంగంలోకి దిగిన అధికారులు
- సత్యసాయి నగర్, రామ్‌నగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు
- 15 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
- పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- ప్రజల వద్దకు పరిపాలన... సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిపాలన



**ధర్మవరం, కదిలించే వార్త, మే 18:--** ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఇటీవల ధర్మవరం పర్యటన సందర్భంగా ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి ని కలిసి ధర్మవరం టౌన్ 31వ వార్డు సత్యసాయి నగర్ ప్రజలు, అలాగే ధర్మవరం రూరల్ కొత్తపేట రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంత ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపింది. సత్యసాయి నగర్ ప్రాంతంలో రహదారి సమస్యలు, రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి కి వివరించగా, రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంత ప్రజలు అక్కడ చెట్లు, పొదలు అధికంగా పెరిగిపోవడంతో పాములు ఇళ్లలోకి వస్తున్నాయని, అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యని, సంబంధిత అధికారులను ఆ ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. మంత్రి ఆదేశాల మేరకు సోమవారం ఆయన నియోజకవర్గ ఇంచార్జ్



హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ డీఈ ప్రభాకర్, ఎలక్ట్రికల్ ఏడీ నరసింహ రెడ్డి, సంబంధిత ప్రాంతాలను సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను పరిశీలించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా సత్యసాయి నగర్ ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడలను తొలగించి రహదారి పనులను వేగవంతం చేస్తామని హరీష్ బాబు పేర్కొన్నట్లు వివరించింది. అదేవిధంగా రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతంలో ప్రమాదకరంగా పెరిగిన జంగిల్‌ను వెంటనే తొలగించాలని, ఎలక్ట్రికల్ డీపీ తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున దాని ఎత్తు పెంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపింది. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే ఉద్దేశంతో ఆ ప్రాంతంలో పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కూడా హరీష్ బాబు అధికారులకు సూచించినట్లు పేర్కొంది. దీనిపై అధికారులు స్పందిస్తూ రేపటిలోగా జంగిల్ క్లియర్ చేయడం, డీపీ పనులు పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సంబంధించిన ఎస్టిమేషన్ మరియు సాంకేతిక అంశాలను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సమస్యలు తెలియజేయగానే వెంటనే స్పందిస్తూ అధికార యంత్రాంగాన్ని కదిలించి పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి పనితీరుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ డీఈ ప్రభాకర్, ఎలక్ట్రికల్ ఏడీ నరసింహ రెడ్డి, సంబంధిత అధికారులు, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, బీజేపీ నాయకులు కుంచపు నారప్ప, పోతులనాగేపల్లి రాజశేఖర్ రెడ్డి, కుంచపు రవి, మల్లికార్జున, రఘు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుకు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వినూత్న అడుగు

## - ఆర్టీసీ బస్సులో కలెక్టరేట్‌కు ప్రయాణం



పుట్టపర్తి, కదిలించే వార్త, మే 18 :
ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. 'నో వెహికల్ డే' (చీశీ ఎవప్రఱషశ్రీవ ఝుఎ) ను పాటిస్తూ, పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలనే సందేశంతో ఆయన



సోమవారం తన క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ఏపీఎస్ ఆర్టీసీ (APS RTC) బస్సులో సామాన్య ప్రయాణి కుడిలా ప్రయాణించారు.బస్సులో ప్రయాణించి కలెక్టరేట్‌కు చేరుకున్న జాయింట్ కలెక్టర్, నేరుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) హాల్‌కు చేరుకుని అర్జీలను స్వీకరించారు. కాలుష్య నివారణకు, ఇంధన వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారంలో ఒకరోజు సొంత వాహనాలకు దూరంగా ఉండి, ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఉన్నతాధికారి స్వయంగా బస్సులో ప్రయాణించి ఆదర్శంగా నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో ఘనంగా క్రీడా వేసవి శిక్షణ శిబిరాలు -- విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు









పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 18 :
సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అనుమతితో శ్రీ సత్యసాయి జిల్లాలో 50 సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. క్రీడా యాప్‌లో నమోదైన 1,692 మంది విద్యార్థులు (బాలురు, బాలికలు) ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ శిబిరాల్లో ఉత్సాహంగా శిక్షణ పొందుతున్నారు. శిబిరాలు నిర్వహిస్తున్న, కోచెస్, పీడీలు, పీఈటీలు మరియు సీనియర్ ఆటగాళ్లకు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారి చేతుల మీదుగా క్రీడా పరికరాలను అందజేశారు. అనంతపురం ఆర్‌డీటీ స్టేడియంలో జరిగిన శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా అండర్ -15 బాలికల జట్టు విజేతగా నిలిచింది. విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ కుమారి సువర్ణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ పాల్గొన్నారు.

# జిఎస్టీ వసూళ్లను త్వరితగతిన చేపట్టాలి

## - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 18 :- ఆయా శాఖల పరిధిలో పెండింగ్ లేకుండా జిఎస్టీ వసూళ్లను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జీఎస్టీ వసూళ్లపై జిల్లా కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనులు, అరియర్స్ కి సంబంధించి రావాల్సిన జిఎస్టీ బకాయిలను త్వరగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీఎస్టీపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ ఇందుకూరి హేమ, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎల్డిఎం, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు, జిల్లా ఆడిట్ అధికారి, మైన్స్ ఎడి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు జన్ భాగిదరి క్యాంపెయిన్ చేపట్టాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 18 :** – ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు జన్ భాగిదరి – సబ్సే దూర్, సబ్సే పెహలే క్యాంపెయిన్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం డిటిడబ్ల్యుఓ ఆధ్వర్యంలో జన్ భాగిదరి – సబ్సే దూర్, సబ్సే పెహలే క్యాంపెయిన్ కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు పొందిన లబ్దిపై ఐఇసి ఆక్టివిటీలు చేపట్టాలని, ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్, ధర్తీ ఆబా జెన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కింద పొందే ప్రయోజనాల గురించి తెలియజేయాలన్నారు. ఈనెల 18వ తేదీన జన్ భాగిదరి కార్యక్రమం ప్రారంభిస్తుండగా, 19 నుంచి 25వ తేదీ వరకు గ్రామాలలో సంతృప్తి స్థాయిలో ప్లాంటేషన్ డ్రైవ్ లు చేపట్టాలని, గ్రామ స్థాయిలో ప్రతిరోజూ విస్తృత శిబిరాలు మరియు ఆరోగ్య పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలని, 20వ తేదీన క్షేత్ర స్థాయిలో అధికారులు, ఆది కర్మయోగులు మరియు స్వచ్ఛంద సంస్థలచే గ్రామాలలో ట్రాన్సెక్ట్ వాక్‌లను నిర్వహించడం చేయాలన్నారు. ఈనెల 21 నుంచి 23 వరకు రోజువారీ ప్రాతిపదికన ఫిర్యాదుల పరిష్కారం మరియు హక్కుల వేగవంతమైన పరిష్కారాల కోసం జన సున్వాయి కార్యకలాపాలు నిర్వహించడం, 24వ తేదీన కెపిఐలతో జన్ సున్వాయి యొక్క ప్రూఫ్ కార్డ్ ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డ్ తయారు, విన్న సమస్యలు, పరిష్కరించబడిన అర్హతలు, పెండింగ్‌లో ఉన్న ఉన్నతాధికారులకు నివేదించాల్సిన సమస్యలు, బాధ్యతగల అధికారులు,



తదుపరి చర్యలు చేపట్టడం చేయాలని, 25వ తేదీన మీడియా సమావేశం మరియు కలెక్టరేట్‌లో బ్లాక్, గ్రామ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. డిఆర్డీఏ ఆధ్వర్యంలో సబ్సిడీపై అందిస్తున్న ఈ సైకిల్స్ పై ఆయా శాఖల సిబ్బందికి అవగాహన కల్పించాలని, ఇందుకోసం ఆయా శాఖల పరిధిలో క్షేత్ర స్థాయి సిబ్బంది రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒక ట్రాన్స్ జెండర్ కు గుర్తింపు సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు.– ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 18 :** – అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.– జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 534 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా నాణ్యతగా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి అర్జీలను పరిష్కరించాలన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమని, గడువు తీరిన అర్జీలు పెండింగ్ ఉంచకుండా చూసుకోవాలన్నారు. పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.– సానుకూల ప్రజా దృక్పథంకు సంబంధించి వీక్లీ క్యాంపెయిన్లను చేపట్టాలని, క్యాంపైన్లపై ఆయా శాఖల హెచ్ఓడిలు మానిటర్ చేసుకోవాలన్నారు. డిటిడబ్ల్యుఓ, ఏపీఎస్ఆర్టీసీ, ఆర్డబ్ల్యుఎస్, ఆర్.అండ్.బి, ఫైర్ శాఖ, శానిటేషన్, డిఎండబ్ల్యుఓ, తదితర శాఖల పరిధిలో గత నెల కంటే అనుకూల శాతం తగ్గిందని, ఆయా శాఖల పరిధిలో సానుకూల ప్రజా దృక్పథంలో అనుకూల శాతం పెరిగేలా వెంటనే పురోగతిని తీసుకురావాలని, ఇందులో వెనుకబడి ఉండడం తగదన్నారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను చేపట్టేందుకు కార్యచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలని, హెచ్ఓడిల స్థాయిలో చేయాల్సిన పనులను చేపట్టాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని, సానుకూల ప్రజా దృక్పథంను మెరుగుపరిచేందుకు ప్రయత్నం



చేయాలని, కింది స్థాయిలో మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో చూసుకొని వచ్చే నెలకి పురోగతి కనిపించేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు అన్ని శాఖల నుంచి ఈరిసిప్ట్ మాత్రమే పంపించాలని, మూడు రోజులు దాటి తపాలా ఉండానికి వీలు లేదన్నారు. అన్ని శాఖల నుంచి 100 శాతం ఈరిసిప్ట్ లో ఫైల్స్ వెళ్లేలా చూడాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా డిజిటల్ కీని వాడాలని, డిజిటల్ కీని ఇతరులు ఉపయోగించుకోకుండా చూడాలన్నారు. ఆయా శాఖల పరిధిలో అవసరమైతే డిజిటల్ కీ వాడకంపై ఎన్ఐసి నుంచి శిక్షణ ఇవ్వాలన్నారు.– ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలి

**- : కలెక్టర్, జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్**





**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 18 :**– జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొనకొండ్ల వద్దనున్న జైనుల జంబుద్వీప చక్రం అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని, దీనిపై జైనులతో ఆర్కియాలజీ అధికారులు సమావేశం నిర్వహించాల



న్నారు. నగరంలోని శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ అవసరమైన చేతివృత్తులు, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. కుందుర్పి కోటకు సంబంధించి మెట్ల నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. కొండమీద రాయుడు కొండ చుట్టూ గిరి ప్రదర్శన కోసం, నేషనల్ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల్లో, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో చరిత్రాత్మక ప్రదేశాలు, స్థలాలను గుర్తించడం జరగగా, ఆయా ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులతో కలిసి చరిత్ర తెలిపే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయడం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని, దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.– ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఓబులమ్మ, డ్వామా పిడి సలీం భాష, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పర్యాటక శాఖ సిబ్బంది దీపక్, సాయి కిరణ్, కమిటీ సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆనంద్ మరణం చాలా బాధాకరం

**- ఆత్మకూరులో ఆనంద్ కుటుంబసభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- 50 వేల ఆర్థిక సాయం.. భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా**


**- ఇటీవల మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా పరామర్శ**





**అనంతపురం, కదిలించే వార్త, మే 18 :** ఆత్మకూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు అంకే ఆనంద్ మరణం చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత శుక్రవారం ఆత్మకూరులోని తన స్వగృహంలో ఆనంద్ స్వల్ప అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే అక్కడ చికిత్స అందిస్తుండగా శనివారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి మృతి చెందారు. హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విషయం తెలిసిన వెంటనే ఫోన్ లో వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే సునీత ఆత్మకూరులోని ఆనంద్ ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే సునీతను చూసిన ఆనంద్ కుటుంబసభ్యులు బోరున విలపించారు. ఎమ్మెల్యే సునీత సైతం ఉద్వేగానికి గురయ్యారు. ఆనంద్ పార్టీలో చాలా చురుగ్గా ఉండేవారని.. ప్రతి కార్యక్రమంలో ఎంతో హుషారుగా కనిపించేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇంత చిన్న వయసులో ఆనంద్ మరణించడం చాలా బాధాకరమని ఇది ఆయన కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా చాలా లోటు అన్నారు. ఆనంద్ కుటుంబ సభ్యులకు 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరోవైపు ఇటీవల మరణించిన మరో ముగ్గురు వ్యక్తుల కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. అనారోగ్యంతో మరణించిన సుబ్బర వెంకటేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆత్మకూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మనోరంజన్ బంధువులు, గ్యాస్ శీన సోదరుడు అంకె శ్రీహరి పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని కూడా ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. ఆయా కుటుంబాల్లో వ్యక్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారిని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీతో పాటు తాము కూడా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని సూచించారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై 'అనంత'లో ఆందోళన







అనంతపురం, కదిలించే వార్త, మే 18 :

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆందోళన కార్యక్రమం లో నాయకులతో కలిసి పాల్గొన్న బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ నగరంలోని లలిత కళాపరిషత్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బైఠాయింపు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసిన వైఎస్ఆర్సీపీ నాయకులు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఉన్నాయన్న వైసీపీ నాయకులు ఇంధన ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలబతుకు భారమైందని మండిపాటుఅధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని ప్రచారం చేసిన చంద్రబాబు, లోకేష్.. రెండేళ్లలో ధరలు తగ్గించకపోగా పెంచేశారని ఆగ్రహంపెరిగిన ఇంధన ధరల కారణంగా ఏటా రాష్ట్ర ప్రజలపై రూ. 3600 కోట్ల అదనపు భారం పడుతోందని మండిపాటు తక్షణం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్..లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక.

# గుడ్‌న్యూస్.. త్వరలోనే చౌకగా ముడిచమురు? ఆ రెండు దేశాల మధ్య చర్చలు!




అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక పరిణామం: అమెరికా ఇరాన్‌పై విధించిన చమురు ఆంక్షలను తాత్కాలికంగా సడలించేందుకు సిద్ధంగా ఉంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు సరఫరా పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉంది. అయితే, ఇరాన్ అన్ని ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని, దీర్ఘకాలిక హామీ కావాలని డిమాండ్ చేస్తోంది. ఈ చర్చల ఫలితాలపై ప్రపంచ ఇంధన మార్కెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం, ఇరాన్‌పై విధించిన చమురు ఆంక్షలను తాత్కాలికంగా సడలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం వెలువడింది. ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు సరఫరా పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇరాన్‌కు చెందిన తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, అమెరికా--ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చలకు సంబంధించిన కొత్త ముసాయిదాలో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంతకుముందు ప్రతిపాదనలతో పోలిస్తే, ఈసారి చర్చల సమయంలో కొంతవరకు ఆంక్షలను ఎత్తివేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని పేర్కొంది.అయితే ఇరాన్ మాత్రం మరింత ముందుకు వెళ్లి, ఏదైనా దీర్ఘకాలిక ఒప్పందం కుదిరే ముందు అన్ని ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో కూడా అమెరికా ఒప్పందాన్ని కొనసాగిస్తుందనే హామీ కావాలని టెహ్రాన్ పట్టుబడుతోంది. ప్రస్తుతం అమెరికా మాత్రం తాత్కాలిక మినహాయింపుల వ్యవస్థను మాత్రమే ప్రతిపాదిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదే సమయంలో రాయిటర్స్ కథనం ప్రకారం మధ్యప్రాచ్య ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఇరాన్ ఒక సవరించిన ప్రతిపాదనను పాకిస్థాన్ ద్వారా అమెరికాకు పంపింది. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు పూర్తిస్థాయి ఒప్పందానికి దారితీయకపోయినా, ఇరుపక్షాలు సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి.ఇదిలా ఉండగా ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ద్వారా ఇరాన్‌కు గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌కు సమయం చాలా తక్కువగా ఉంది. త్వరగా స్పందించాలి. లేదంటే వారికి ఏమీ మిగలదు అని ఆయన వ్యాఖ్యానించారు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా మిత్రదేశాలపై డ్రోన్ దాడుల నేపథ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇరాన్ చమురు మళ్లీ అంతర్జాతీయ మార్కెట్‌లోకి వస్తే, ప్రపంచ సరఫరా గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా సాఫీగా జరిగే అవకాశాలు మెరుగుపడతాయి. దీని ప్రభావంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం గల్ఫ్ ముడి చమురు ధర బ్యారెల్‌కు సుమారు 109.53 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ధర బ్యారెల్‌కు 105.06 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మార్కెట్ విశ్లేషకులు మాత్రం అమెరికా--ఇరాన్ చర్చల ఫలితాలపై వచ్చే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్ దిశ ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.ఇరాన్‌కు సమయం చాలా తక్కువగా ఉంది. త్వరగా స్పందించాలి. లేదంటే వారికి ఏమీ మిగలదు అని ఆయన వ్యాఖ్యానించారు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా మిత్రదేశాలపై డ్రోన్ దాడుల నేపథ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇరాన్ చమురు మళ్లీ అంతర్జాతీయ మార్కెట్‌లోకి వస్తే, ప్రపంచ సరఫరా గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా సాఫీగా జరిగే అవకాశాలు మెరుగుపడతాయి. దీని ప్రభావంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం గల్ఫ్ ముడి చమురు ధర బ్యారెల్‌కు సుమారు 109.53 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ధర బ్యారెల్‌కు 105.06 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మార్కెట్ విశ్లేషకులు మాత్రం అమెరికా--ఇరాన్ చర్చల ఫలితాలపై వచ్చే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్ దిశ ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710